

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,26 ఏప్రిల్ 2025



## పిఠాపురం అభివృద్ధే లక్ష్యంగా

# పనిచేస్తున్నా..



- 9నెలల కాలంలోనే రూ.100 కోట్ల పైబడి నిధులతో పిఠాపురాన్ని అభివృద్ధి చేశా
- ఎన్నికల్లో పిఠాపురానికి ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తా
- ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పిఠాపురం పర్యటనలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్







**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని, గడచిన 9నెలల కాలంలో పిఠాపురం నియోజక వర్గంలో దాదాపు రూ.100కోట్ల పైబడినిధులతోఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం పవన్‌కళ్యాణ్ పిఠాపురంలో పర్యటించి పలుశంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లలో పాల్గొన్నారు .ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ.. పిఠాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు రూ.34 కోట్లఅంచనా వ్యయంతో నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడంజరిగిందని, తద్వారా రెండు కొత్త బ్లాకులు మరియు ఒపీ వార్డు,మార్చురీవార్డు, డయాలసిస్ మరియు బ్లడ్‌బ్యాంక్, ఆధునాతనిక మెషీన్లు, ఆసుపత్రికి 66 కొత్త పోస్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతనంగా డెర్మటాలజీ, ఇఎన్‌టి,ఆప్తమాలజీ, రేడియాలజీ పాతాలజి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలు తక్కువ ఖర్చుతోవివాహాలు జరుపుకునేందుకు అవకాశం కల్పిస్తూ... రూ.2 కోట్ల అంచనావ్యయంతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, చేబ్రోలు గ్రామంలోని 150 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి దేవాలయంలో కాలక్షేప మందిరం మరియు రథశాల నిర్మాణానికి రూ.48లక్షల అంచనావ్యయంతో శంకుస్థాపనకార్యక్రమం చేయడం జరిగిందన్నారు. గొల్లప్రోలు మండలం లోని సుమారు 225 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి దేవాలయంలో ప్రాకార మండప నిర్మాణానికి రూ.1 కోటి32లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తద్వారా వేలాది మంది భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నియోజక వర్గంలోని 3,456 మంది మహిళలకు రూ.8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లను నేడుపంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులకు రూ.26లక్షల వ్యయంతో 2 వేలటార్పాలిన్‌లు ఉచితంగాఅందజేయడం చేయడం జరిగిందన్నారు.రైతులకు 103 పరికరాలను (14 రోటవేటర్లు, 39 పవ టిల్లర్లు, 50(స్ప్రేయర్లు) రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా,పిఠాపురం నియోజకవర్గంలో రూ.18.02 కోట్ల విలువ గల 31 కిలోమీటర్ల పొడవైన 276 సీసీ రోడ్లు, రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన 5 కిలోమీటర్ల మేర బిటీ రోడ్లు, రూ.8.68 కోట్ల అంచనా వ్యయంతో 431 గోకులాలను నేడుప్రారంభించడం జరిగిందన్నారు.జగ్గయ్య చెరువుకాలనీ అభివృద్ధికి రూ.1కోటి రూపాయలు,

- తరువాయి 2లో..

## ప్రణాళికలతో ధాన్యం కొనుగోలు

### - కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**కాకినాడ/అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైతుసంక్షేమమే పరమావధిగా ప్రయోజనాలే లక్ష్యంగాధాన్యం కొనుగోలు కార్యాచరణప్రణాళికనుచేపట్టి రైతాంగానికి గిట్టుబాటు ధరలు అందించేందుకు అన్ని చర్యలు గైకొన్నామని,దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మొసలపల్లి గ్రామంలో చేతికొచ్చిన ధాన్యంవిక్రయాలకు సంబంధించి రైతువారీగా కల్లాలలో గోనెసంచుల్లో నింపుతున్న ప్రక్రియను పరిశీలించారు.గోనెసంచుల సరఫరాపై ఆరా తీసి, సంచుల్లో నింపిన ధాన్యం యొక్క తేమ శాతం మరియు నాణ్యతను తరుగు శాతాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. హార్వెస్టింగ్ మిషన్ల ద్వారా నూర్పు ళ్ళు జరిపిన పిదప పశుగ్రాస వరి గడ్డి సేకరణ విధానాలపై ఆరాతీశారు. ధాన్యం మిల్లులకు రవాణా, మిల్లర్లతో కొనుగోలుకు సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉన్నాయాన్న కోణంలో ఆరా తీశారు. ప్రభుత్వపరంగా ధాన్యసేకరణ కోటా లక్ష్యాలను మెరుగుపరిచిన యెడల రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని, ధాన్యం సొమ్ములు కూడా రైతులఅభీష్టానికి అనుగుణంగా ఎటువంటి జాప్యాలకు తావులేకుండా రెండు రోజులులో జమ అవడం జరుగుతోందని,ఆదిశగాచర్యలు తీసుకోవాలని రైతులు ముక్తకంఠంతో జిల్లా కలెక్టర్ వారిని కోరారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా

- తరువాయి 2లో..

## జలపాతాలు వద్ద పర్యాటకులకు భద్రత కల్పించాలి

### - సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాగులు, జలపాతాలు వద్ద పర్యాటకులకు భద్రత కల్పించాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్కల్పశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో,సబ్ డిఎఫ్ఓతో, తాసిల్దార్లతో, డిప్యూటీ తాసిల్దారులతో, వీఆర్వోలతో వాటర్ ఫాల్స్‌దగ్గర టూరిస్టులకు భద్రతఏర్పాటు చేయుటకు అదేవిధంగా అవగాహన కల్పించుటకు సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలో అక్కడక్కడ భారీ వర్షాల కురిసే అవకాశం ఉన్నందున వాటర్ ఫాల్స్ దగ్గర నీరు ఎక్కువ వచ్చే ప్రమాదం ఉన్నందున పర్యటకులు వాటర్‌ఫాల్స్‌దగ్గర దిగకుండా ఎక్కడికక్కడ హెచ్చరికలకు సంబం ధించిన బోర్డ్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా వాటర్ ఫాల్స్ దగ్గర భారీగేట్లు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ఏజెన్సీ ఏడు మండలాలలో వాటర్‌ఫాల్స్‌దగ్గర రెవెన్యూ, పోలీస్ శాఖ గ్రామ సచివాలయాలకు సంబంధించిన సిబ్బంది అదేవిధంగా వీఆర్వోలు కోఆర్డినేషన్తో వాటర్‌ఫాల్స్ దగ్గర ఎప్పటికప్పుడు పరివేక్షించాలని అదేవిధంగా

- తరువాయి 2లో..



# కార్మిక సంక్షేమానికి ఈ-శ్రమ్

– సహాయ కార్మిక శాఖ కమిషనర్ నాగలక్ష్మి

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** కార్మికుల సంక్షేమానికి భద్రతకు వెనుదన్నుగా ఈ-శ్రమ్ నిలుస్తుందని జిల్లా సహాయ కార్మిక శాఖ కమిషనర్ టి.నాగలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెక్కాడితే గాని డొక్కాడదని నమ్మకం లేని బతుకులు, రోజు చేతికి పని దొరికితే నాలుగు మెతుకులు కడుపులోకి వెళ్లినట్లే, పని చేసినంతకాలం అప్పుల జీవితం కళ్ళు మూశార కుటుంబాలకు కరువయ్యే ఊతం, అసరా కోసం ఆశగా చాపే చేతులు, వారే అసంఘటిత రంగ కార్మికులని, ప్రభుత్వాలు విపత్తుల వేళ అదుకోవాలన్నా ఇప్పటి వరకు ఆయా కార్మికుల గురించి ఎలాంటి సమాచారం లభ్యత లేదన్నారు. అసలు వాళ్లను ప్రత్యేకంగా పట్టించుకున్న వారే లేరనీ, అయితే వారికి భవిష్యత్తుకు దన్ను కాబో తోంది ఈ-శ్రమ్ కార్డు అన్నారు. కరోనా విపత్తు వేళ అసంఘటితరంగ కార్మికులను ఆదుకుందామన్నా ప్రభుత్వాలకు ఇబ్బందులు ఎదురయ్యా యనీ వాటిని అధిగమించడానికి, సామాజిక భద్రత కల్పించి, సంక్షేమ పథకాల్లో మరింతగా భాగస్వాములను చేయడం ద్వారా వారి బతుకుల్లో వెలుగులు నింపడానికి కేంద్ర ప్రభుత్వం కేంద్రీకృత డేటా బేస్ ను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా, గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ద్వామా శాఖల భాగస్వామ్యంతో ఆన్లైన్ డేటా రూపొందించడం జరుగుతుందన్నారు. తర్వాత పలు విధాలుగా లబ్ధి చేకూరే అవకాశం ఉందన్నారు. అందువల్ల ఈ-శ్రమ్ కార్డు భవిష్యత్తులో కార్మికులకు దన్ను కాబోతున్నాయనడంలో సందేహం లేదన్నారు. 16–50 ఏళ్ల మధ్య వయసు కలిగిన భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఇటుక, సున్నపు బట్టి కార్మికులు, మత్స్య కారులు, కుమ్మరి, స్వర్ణకారులు, చర్మకారులు, రజకులు, ఉపాధి కూలీలు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడీ వర్కర్లు, మధ్యాహ్న భోజన పథక వర్కర్లు, ఇళ్లల్లో పని చేసేవారు, వీధి వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, కల్లుగీత కార్మికులు, రిక్షా కార్మికులు, కళాకారులు, బీడీ కార్మికులు, చెత్త సేకరించే వారు, దుకాణాలు సంస్థల్లో పని చేసే కార్మికులు, వలస కార్మికులు, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సభ్యత్వం లేని వారు ఇందుకు అర్హులన్నారు. ఈ కార్డు పొందేందుకు ఈ-శ్రమ్ నమోదుకు ఎటువంటి ఖర్చు లేదని పైగా ఆటో రెన్యూవల్ సదుపాయం వల్ల రెన్యూవల్ చేసుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. నమోదైన కార్మికులు ప్రమాదవశాత్తూ మరణించినా శాశ్వత అంగవైకల్యం పొందిన రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. పాక్షిక అంగవైకల్యానికి గురైతే రూ. 1లక్ష వస్తుందన్నారు. నమోదు చాలా సులభమని ఈ-శ్రమ్ కార్డు నమోదు చేసుకోవడం కోసం అధికారిక వెబ్ సైటు హెచ్చ్టీటీపీఎస్://వంచ్ర్శతీఎ. గ్రశీజ.అఆ నెంబరుతో లింక్ అయి ఉన్న ఆధార్ నెంబరు అక్కడే కనబడే కెప్చా కోడ్ నమోదు చేయాలన్నారు. ఈపీఎఫ్‌వో, ఈఎస్ఐపై నో అని ఎంచుకొని సెండ్ ఓటీపీపై క్లిక్ చెయ్యాలనీ, సెల్ నెంబరుకు వచ్చిన ఓటీపీ నెంబరును ఎంటర్ చేయాలన్నారు. స్వీయ నమోదుకు అవకాశం ఉందన్నారు. ప్లాట్ ఫాం వర్కర్లకు ప్రత్యేక నమోదు ఉందని, సంక్షేమ, సామాజిక భద్రత కోసం ఈ-శ్రమ్ కార్డు అన్ని విధాలుగా ఉపకరిస్తుందన్నారు. ఈడిశ్రమ్ కార్డు కోసం సరళమైన నమోదు ప్రక్రియ ఉందని, కాబట్టి సొంతగా చేసుకోవచ్చునన్నారు. లేదా అన్ని గ్రామ వార్డు సచివాలయాలు, కస్టమర్ సర్వీస్ కేంద్రాలలో నమోదు చేసుకోవచ్చునని కార్మిక శాఖలో నమోదు కోసం ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు జిరాక్సు, సెల్‌ఫోన్, నామినీ పేరు, వివరాలతో పాటుగా పుట్టిన తేదీ ఉంటే సరిపోతుందన్నారు. వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు పొందవచ్చునన్నారు, ఆన్లైన్ ప్లాట్ ఫారం యాప్ల ఆధారంగా వేలాది మంది ఉపాధి పొందు తున్నారని,అయితేవారికి ఏదైనా ప్రమాదం ఎదురైతే అదుకొనేవారు ఎవరూ ఉండరనీ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు.అదే ఈ-శ్రమ్ కార్డు పొంది ఉంటే రూ. 9 లక్షల వరకు పరిహారం అందుతుందన్నారు. అమెజాన్, స్విగ్గీ, జొమాటో, బిగ్ బాస్కెట్, ర్యాపిడో, ఉబర్, ఓలా, వంటి వాటిలో పని చేస్తున్న వారం దరూ అర్హులే కాకు ండా రూ. 5 లక్షల వరకూ బీమా సదుపాయం ఉందన్నారు. వీళ్ల రిజిస్ట్రే షన్ ఈ-శ్రమ్ పోర్టల్ ప్లాట్ ఫాం వర్కర్ కార్డు అని కనిపిస్తుందని,దాని ద్వారా వివరాలను నమోదు చేసి కార్డు పొందవచ్చునన్నారు. చదువు, నెలవారీ ఆదాయం, వృత్తి, నైపుణ్యాలు, ప్రాథమిక వృత్తి, పని అనుభవం తప్పనిసరిగా నమోదు చేసి సేవ్ అండ్ కంటిన్యూ బటన్ నొక్కాలని, బ్యాంక్ డిటెయిల్స్ ఇవ్వడం తప్పనిసరికాదన్నారు. తర్వాత రిజిస్ట్రేషన్ పూర్తయి ప్రివ్యూ అని వస్తుంది. మార్పులు ఉంటే ఎడిట్ బటన్ ద్వారా చేసుకోవచ్చునని,లేదా అండర్ టెకింగ్ బాక్స్‌లో టిక్‌చేసి సబ్మిట్‌చేసేసి ఈ-శ్రమ్ కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చునన్నారు.



## సివిల్స్ 94 ర్యాంకు సాధించిన పిఠాపురం వాసిని అభినందించిన డిప్యూటీ సీఎం..

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ 94వ ర్యాంకు సాధించిన పిఠాపురం పట్టణానికి చెందిన చక్కా స్నేహిత్ శుక్రవారం పిఠాపురం రధాల పేటలోని అంబేద్కర్ సామాజిక భవనంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగ ఆయన సివిల్ సర్వీస్ విజేత స్నేహిత్‌ను అభినందనలు తెలియజేశారు.

# ఈ కేవైసీ గుర్తింపు ఉంటేనే రేషన్

– జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ ఈనెల 30 వ తేదీ లోపల లబ్ధిదారుడిని ఎలక్ట్రా నిక్ పద్ధతిలో గుర్తించే ప్రక్రియ ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా రేషన్ కార్డుదారులకు పిలుపునిచ్చారు. రేషన్ కార్డులో పేరు కలిగిన ప్రతి ఒక్కరూ ఈనెల 30వ తేదీ లోపున ఈకేవైసీ పూర్తిచేసుకుని నిరంతరాయంగా ప్రభుత్వ పథకాల లబ్ధిని, సంక్షేమాన్ని పొందాలన్నారు రేషన్ షాపులు, మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ఆపరేటర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, తహసీల్దార్లు, పౌరసరఫరాల అధికారి కార్యాలయాల్లో ఈకేవైసీ చేయించేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలు, 80 సంవత్సరాలు దాటిన వారికి ఈకేవైసీ నుంచి మినహాయింపు ఉందన్నారు. రేషన్ కార్డుల ఈకేవైసీ పెండింగ్ గడువుకు పట్టుమని ఐదు రోజులే ఉందన్నారు. ఇది పూర్తయితేనే కార్డు దారుల సంఖ్య స్పష్టంగా తెలుస్తుందన్నారు. తద్వారా సంక్షేమ పథకాల అర్హుల జాబితా గుర్తించవచ్చునన్నారు. వేలాది మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల్లో చదువుకుంటూ ఉండడం, పరీక్షల వల్ల వారంతా ఈ-కేవైసీ పూర్తి పూర్తి చేసుకోలేకపోయారని మార్చి 31వ వరకు ఉన్న గడువు ఈనెల 30 వరకు పొడిగించారన్నారు. నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. ఇటీవలకాలంలోఅనేక మంది రేషన్ కార్డుదారులు చనిపోయారని, వారి పేర్లను తొలగించ లేదని, అలాగే చాలా మంది చిరునామా మారిపోయా రన్నారు. వీరిలో కొందరు ఈకేవైసీ చేయించుకోలేదన్నారు. చిరునామా మారినప్పటికీ వారు ఎక్కడ రేషన్ తీసుకుంటు న్నారో అక్కడ ఈకేవైసీ చేయిం చుకునే వెసులుబాటు ఉందని, చాలా మందికి తెలియక చేయించుకోలేదన్నారు. ఈ-పాస్ యంత్రాల్లో పెండింగ్ ఉందని గమనిస్తే సదరు సభ్యుడిని పిలిపించి, వేలిముద్రలు వేయిస్తున్నారన్నారు. పక్క రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు, విదేశాల్లో చదువుకుంటున్నవారు ఉన్నారన్నారు. అయిదు సంవత్సరాల లోపు పిల్లలకుఆధార్‌కార్డులిస్తారు కానీ, వారి బయోమెట్రిక్ వేలి ముద్రలు, కనుపాపలు నమోదు చేయరన్నారు. 2020లో ఇచ్చిన కార్డుల్లో పిల్లల పేర్లు చేర్చారనీ, కానీ బయోమెట్రిక్ తీసుకోలేద న్నారు. ఇప్పుడు వారి వయసు 5 నుంచి10సంవత్సరాల మధ్య ఉంటుంద న్నారు. ఇలాంటి వారందరూ ఆధార్ బయోమెట్రిక్ నమోదు చేసుకోవాలని కానీ ఎక్కువమంది చేసుకోలేదనీ, ఫలితంగా వీరి ఈకేవైసీ పెండింగ్లో ఉందన్నారు. హడావుడిగా రేషన్ దుకాణానికి లేదా ఈ-పాస్ యంత్రంలో ఈ-కేవైసీ నిమిత్తం వేలిముద్ర వేసేందుకు వస్తున్నారనీ, అయితే ఆధార్లో నమోదు చేయకపోవడంతో ఈకేవైసీ అవడం లేదన్నారు. ఇలాంటివారు ఆధార్ కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ నమోదు చేసుకుని, అప్డేట్ చేయాల న్నారు. అప్పుడే ఈకేవైసీ పూర్తవుతుందన్నారు.అన్నీ సక్రమంగా ఉంటే సరికొత్త ఫీచర్లు నూతన నమూనాతో ఏటీఎంతరహాలో రేషన్‌కార్డునుత్వరలో అందుకుంటారన్నారు.

## శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హోమం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీవనదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీహోమం నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు శ్రీవనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం,పురుషసూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి 11గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా ఆలయ అర్చకులుతీర్థ, ప్రసాదాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు,ఆలయ ప్రధానఅర్చ కులు,ఆలయఅర్చకులు, వ్రత పురోహితులు,దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ కృష్ణాబాయి అరెస్ట్, రిమాండ్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరంలో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ కృష్ణాబాయిను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ముద్దాయి కృష్ణాబాయిని హాజరు పర్చగా మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు. రంపచోడవరం గిరిజన సంక్షేమ హాస్టల్‌లో పిల్లలకు వండి పెట్టాల్సిన నిత్యావసర వస్తువులు గత ఆదివారం తెల్లవారుజామున ఆటోలో బయటకు తరలిస్తుండగా పట్టుకున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ తర్వాత వార్డెన్ కృష్ణాబాయిను రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహచలం విధులు నుండి సస్పెండ్ చేశారు.

## మెగా డీఎస్సీని నిరసిస్తూ ఆదివాసీలు ర్యాలీ



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** మెగా డీఎస్సీలో ఆదివాసులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మండల కేంద్రమైన రాజవొమ్మంగిలోగిరిజన సంఘము ఆధ్వర్యంలోఆదివాసులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహం నుండి అల్లూరి జంక్షన్ వరకు వెళ్లినిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంజం జగన్నాథం,కొండ్ల సూరిబాబు తదితరులు మాట్లాడుతూ.అల్లూరి జిల్లాలో 881 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కానుండగా,పాడేరు ఐటిడిఏ పరిధిలో 24, రంపచోడవరం డివిజన్‌లో నాలుగు పోస్టులు మొత్తంగా కేవలం 30 పోస్టులు మాత్రమే గిరిజనులకు: దక్కుతాయని,మిగిలిన 851 ఉద్యోగాలను వేరే వాళ్ళ పరం కానున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టం ప్రకారం ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు తప్ప వేరే వాల్లకు ఆకాశ లేనప్పుడు,ఇపుడు శాశ్వత ఉద్యోగాలు వారికి ఎలా కట్టిపెడతారని ప్రశ్నించారు.ఏజెన్సీలో వందశాతం ఉద్యోగాలను గిరిజనులతో భర్తీ చేసేలా జిఒ3కు ప్రత్యామ్నాయంగా ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి, మన్యంలోని ఉపాధ్యాయ పోస్టులన్నీ గిరిజనులతో భర్తీ చేసేలా ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. ఈ నెల 30లోగా ఆదివాసీ ప్రత్యేక డిఎస్‌సిపై స్పష్టమైన ప్రకటన చేయకుంటే జిల్లా వ్యాప్త ఆందోళనలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాండవుల సత్యనారాయణ, ప్రసాద్, మేలిన రమేష్, సింగిరెడ్డి అచ్చారావ్, సిహెచ్ ధర్మరాజు, గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

# దోనెలపాలెంలో ప్రపంచ మలేరియా దినోత్సవం, ర్యాలీ

– దోమ కాటు వల్ల మలేరియా జ్వరం వస్తుంది
– వైద్య అధికారి నాగార్జున



**రాజవొమ్మంగి , మేజర్‌న్యూస్ :** మండలంలోని దోనేలపాలెం గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం లాగరాయి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నాగార్జున ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమల మందు పిచికారి చేయించుకోవాలని దానివల్ల దోమలు నాశనం అవుతాయిఅన్నారు.చాలామందిగిన్నెలులో, వస్తువులపై దోమల ముందు పడుతుందని, అలానే వాసన వస్తుందని భయపడి దోమల మందు కొట్టించుకోవడం లేదని దానివల్ల దోమలు పెరిగి పోతాయి అన్నారు. దోమలు నివారించడానికి మీ ఇంటి వద్దకు ఐ ఆర్ ఎస్ టీము వచ్చి దోమల మందు పిచి కారీ చేస్తుందని ప్రతి ఒక్కరు సహకరించాలి అన్నారు. ఇంట్లో బకెట్ లో, డబ్బాల్లో, రిఫ్రిజిరేటర్ వద్ద నీరు నిల్వ ఉండడం వల్లదోమలు గుడ్లు పెడతాయని అందువల్ల ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అన్నారు. దోమ కాటు వల్లమలేరియా వస్తుందని దోమకుట్టినప్పుడు చలిజ్వరం, ఒళ్ళు నొప్పులు వస్తాయని వెంటనే హాస్పిటల్ కి వెళ్లి మలేరియా టెస్ట్ చేయించుకోవాలి అన్నారు. అలానే గ్రామాల్లో సబ్ సెంటర్ వద్ద ఎంఎల్‌హెచ్ పీలు వద్ద వైద్యం చేయించుకోవాలి అన్నారు.అది కూడా కాకపోతే మీ సమీపంలో ఉన్న ఏ ఎన్ ఎం వద్ద వివరాలు తీసుకోవాలి అన్నారు. ముఖ్యంగా దోమ తెరలు వాడడం వల్ల దోమల బారీ నుండి కొంతవరకు రక్షించుకోవచ్చు అన్నారు.సబ్ యూనిట్ జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 9గ్రామాలు పూదేడు, ఓకుర్తి, పి.ర్.పాడు, గర్రంగి, దుర్గానగర్, మారేడు బాక, రత్నాలపేట,జి.శరభవరం, బోర్నగూడెం, మర్రిపాలెం గ్రామాలలో దోమల నివారణ మందు పిచికారీ పూర్తి అయినట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నుండి లాగరాయి పీహెచ్ సి పరిధిలో నిదోనెలపాలెం గ్రామంలో ఏసిఎం 5అనే దోమల మందు నివారణ పిచికారీ చేయుట జరుగుతుందనీ మిగతా గ్రామలైన బోనంగిపాలెం, గడు ఓకుర్తి, చీడిపాలెం, లోదొడ్డి, అనంతగిరి, కింద్ర కాలనీ, ముల్లిమెట్ల, లాగరాయి ఈ తొమ్మిది గ్రామాలలో దోమలమందు పిచికారీ కార్యక్రమం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురయ్య రెడ్డి, ఎపి ఓరామాంజనేయులు ,లాగరాయి సిహెచ్ఓ కృపచార్యులు,పల్లాల సోమరాజు రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సోమినాయుడు, లక్ష్మమయ్య,ఏఎన్ ఎంకృష్ణవేణి, ఆశ వర్కర్లు దేవి, వెంకటలష్మి, రాఘవ తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

– ఎమ్మెల్యే చినరాజప్ప



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** తమ కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణకు,అభివృద్ధికి ఎంతగానో చర్యలు తీసుకుంటుం దని,దానికిఈఏడాది పదోతరగతి పరీక్షఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలే నిదర్శనమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షతన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ జరిగింది.అయోధ్యరామపురం మున్సిపల్ పాఠశాల 585 మార్కులతోమండలస్థాయి ప్రథమ స్థానంతో పాటు జిల్లా టాప్ టెన్‌లో ఉండడం ,మంచి ఉత్తీర్ణతతో పట్టణంలో నెంబర్‌వన్‌గా ఉండడంమిక్కిలి అభినందనీయమనిఎమ్మెల్యే చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. 500మార్కులు పైబడి సాధి ంచిన 16మంది విద్యార్థులకు ఎమ్మెల్యే,కుడాచైర్మన్‌ల చేతుల మీదుగా జ్ఞాపికలు,గోల్డ్ మెడల్స్‌తో విద్యార్థులను అభినందించారు. మంచి ఫలితాలు సాధించిన హెచ్‌ఎంను స్టాఫ్‌ను అభినందించారు. కార్యక్రమంలో కంటే బాబు యార్లగడ్డ చిన్ని,కౌన్సిలర్ బలుసు వాసు, అడబాల కుమారస్వామి,నిమ్మకాయల కిరణ్‌కుమార్,జనసేన నాయకులు వాసుసాయి శ్యాంకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు,అధిక సంఖ్యలో పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్రోమటోగ్రఫీ పద్ధతులపై అంతర్జాతీయ సెమినార్ మరియు వర్కుషాప్



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) రసాయన శాస్త్ర విభాగం మరియు యూకే కు చెందిన రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్రీ సంయుక్త ఆధ్వర్యంలో ఆధునిక క్రోమటోగ్రఫీ పద్ధతులపై పరిశోధకులకు, పీజీ విద్యార్థులకు రెండు రోజుల అంతర్జాతీయ సెమినార్ మరియు వర్కుషాప్ నిర్వహించినట్టు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్ధనా గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా ఆదికవి నన్నయ యూనివ ర్సిటీ కెమిస్ట్రీ బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ బి జగన్మోహన్ రెడ్డి వ్యవహ రించి ప్రారంభోపన్యాసం చేస్తూ ఫార్మసిటికల్ కంపెనీలలో క్రోమటోగ్రఫీ ఆవశ్యకతను తెలియజేసారు. ఆదిత్య కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు సెమినార్ విశిష్టతను తెలిపి, ఈ విధమైన సదస్సు లు భావవినిమయానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అంతర్జాతీయ సెమినార్ మరియు వర్కుషాప్ నిర్వహిస్తున్న కళాశాల రాసాయనశాస్త్ర విభాగాన్ని అభినందిస్తూ, విద్యార్థులు క్రోమటోగ్రఫీ లో మెళకువలు నేర్చుకోవాలని తెలిపారు. రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్రీ (యూ. కే ) లోకల్ సెక్షన్ డెక్కన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. పీసపాటి థిన్ లేయర్ క్రోమటోగ్రఫీ ప్రిన్సిపుల్స్ మరియు అప్లికేషన్స్ గురించి తెలియజేసారు. యూ ఎస్ ఏ కి చెందిన సై జెన్ ఫార్మసిటికల్స్ డైరెక్టర్ డాక్టర్ విష్ణు మారిశెట్టి, హైదరాబాద్ డైసెల్ టెక్నాలజీస్ డైరెక్టర్ డాక్టర్ ఎం వి నరేంద్ర కుమార్ తళ్లూరి "కాలమ్ క్రోమటోగ్రఫీ" ఆవశ్యకత గురించి తెలియజేసారు. శ్రీకాకుళం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆచా ర్యులు డాక్టర్ ఎస్. రామకృష విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యశాలకు రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ హాజరయ్యారని డాక్టర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య కళాశాల కెమిస్ట్రీ విభాగాధిపతి కే. సురేష్ కుమార్ మాట్లాడుతూ రెండవ రోజు విద్యార్థులకు క్రోమటోగ్రఫీ పై వర్కుషాప్ నిర్వహించబడునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య రసాయన శాస్త్ర విభాగాధిపతి కె.సురేష్ కుమార్ , అధ్యాపకులు కె.నాగు, వి. సోమేశ్వర రావు, కే. వీరబాబు, బి. దివ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కెమిస్ట్రీ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.

# సుమారు రెండు కోట్ల రూపాయలతో టిటిడి కళ్యాణ మండపాల శంకుస్థాపన

పిఠాపురం అభివృద్ధి నాధ్యేయం : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గ శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఉప్పాడ గ్రామం శివాలయం వద్ద టిటిడి కళ్యాణ మండపంకి శుక్రవారం శంకుస్థాపన చేశారు. సుమారు రెండు కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో గోలప్రోలు మరియు చేబ్రోలు గ్రామంలో ఉప్పాడ మొదలుకొని మూడు చోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నూతన కళ్యాణ మండపాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబులు, ఎంపీ తంగల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ హరిప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు జ్యోతుల శ్రీనివాస్, మారిశెట్టి బుజ్జి, ధన బా బు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుమారు 50 వేల రూపాయల శ్రీరాముని విగ్రహాలు చోరీ



**యు.కొత్తపల్లి :** ఉప్పాడ గ్రామం నాయకర్ కాలనీ వన్‌లో శ్రీరాముని ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు శ్రీరాముని, సీతాదేవి, లక్ష్మన్ల విగ్రహా లను దొంగలించారు. సుమారు 50 నుంచి 60 వేల రూపా యలు ఉంటాయని గ్రామస్తులు వాపోయా రు. శ్రీరామ నవమి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశామని అనం తరం స్వామివారి ఆదాయం లెక్కలు తేల్చేందుకు గ్రామస్తులందరం కూర్చుని లెక్కలు తేలుస్తుండగా ఇంతలో గుడిలోని విగ్రహాలు కనిపించలేదని గ్రామస్తులు తెలిపారు. దీనిపై కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# ఉగ్రవాదుల చర్యలకు నిరసన తెలిపిన మహాత్మా గాంధీ కళాశాల విద్యార్థులు

– ఉగ్రవాద దాడుల్లో మృతి చెందినవారికి అశ్రునివాళి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాల విద్యార్థులు పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరులకు అశ్రు నివాళులు అర్పించారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడుల్లో సామాన్య పౌరులను ఉగ్రవాదుల బృందం పొట్టన పెట్టుకుంది. ఉగ్రవాద ముష్కరుల దాడిలో వీరమరణం పొందినవారి ఆత్మకు శాంతి కలగాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కస్పాండెంట్ సెక్రటరీ పిఎస్ రాజు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి జరిగిన ఇలాంటి దాడులు చాలా బాధాకరమని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి చాలా హేయమైన చర్య అని, పర్యాటకులను దారుణంగా హతమార్చిన సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటని అన్నారు. ఇది ఒక రాక్షస చర్య అని, కేంద్ర ప్రభుత్వం ఈ సంఘటనపై కఠినంగా వ్యవహరిం చాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటేశ్వరరావు, గ్రామస్తులు చేకూరి రమేష్ రాజు, గాదిరాజు ప్రసాదరాజు, ముదునూరి మహాలక్ష్మి రాజు, చంటి రాజు, సత్యనారాయణ రాజు, పేరూరి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్కఫోన్ కాల్‌తో నగదు స్వాహా

**- సీబీఐ అధికారినంటూ బెదిరింపు..**
**- విశ్రాంత ఉద్యోగ దంపతుల నుండి రూ.30 లక్షలు దోపిడీ**
**- పోలీసులను ఆశ్రయించిన దంపతులు**



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. మీపై కేసులు నమోదయ్యాయి..సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి వస్తున్నారంటూ బెదిరిస్తున్నారు.మీపై ఉన్న కేసులు మాఫీ కావాలంటే డబ్బులు ఇవ్వాలంటూ బెదిరించి డబ్బును కొట్టేస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే తాజాగా కొత్తపేట బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్న కోయా సత్యవతి సోషల్ వెల్ఫేర్ శాఖలో అలాగే భర్త శ్రీనివాసరావు డిఆర్డీఏ లలో ఉద్యోగం చేస్తూ ఇరువురు పదవి విరమణ పొందారు.ఈ విశ్రాంత ఉద్యోగ దంపతులకు ఈనెల 16 వ తేదీ మధ్యాహ్నం ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు..భారీగా దోచుకున్న విషయం వెలుగు చూసింది.సైబర్ నేరగాళ్లు..ఒకటి,రెండు లక్షలు కాదు..ఏకంగా రూ.30 లక్షల వరకు డబ్బులను కొల్లగొట్టారు.విశ్రాంత ఉద్యోగులైన దంపతులకు ఫోన్ చేసిన నిందితులు..సీబీఐ ఆఫీస్ నుంచి మాట్లాడు తున్నామంటూ మాటాలు కలిపారు..ఆ తర్వాత మీ మీద అరెస్ట్ వారెంట్ ఉందని బెదిరించి డబ్బు పంపిస్తే అరెస్ట్ వారెంట్ మాఫీ చేస్తామని చెప్పడంతో భార్యాభర్తలు భయపడి తమ బ్యాంక్ ఖాతా నేరగాళ్ల ఖాతాకు ఆర్టిజిఎస్ ద్వారా రూ.30 లక్షలను బదిలీ చేశారు. సదరు విషయం విదేశాల్లో ఉంటున్న కుమారుడికి తెలిసి తల్లిదండ్రులను అరా తీయగా సరైన సమాధానం చెప్పకపోవడంతో తమ సమీప బంధువులను పంపి వివరాలు తెలుసుకున్నారు.దీంతో బాధిత దంపతులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర వెల్లడించించారు.సైబర్ మోసాలు,డిజిటల్ అరెస్టులకు సంబంధించి విషయాలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. ప్రజలు మోసపోతుండటం ఆందోళన కలిగిస్తోంద న్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరైనా ఫోన్ చేసి కేసులు,అరెస్ట్ అంటూ బెదిరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు.

# పెహల్గామ్ మృతులకు జనసైనికులు కన్నీటి వీడ్కోలు..




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పెహల్గామ్ ఉగ్ర దాడిలో అమరులైన వారికి కన్నీటి వీడ్కోలు తెలపాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జన సైనికులు మూడు రోజులు పాటు కన్నీటి వీడ్కోలు అనే కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన ఏలేశ్వరంలో జనసేన నాయకులు మేడిశెట్టి కిరణ్ ( బాబి ) పెంటకోట మోహన్‌ల ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ సెంటర్లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదుల పైశాచికత్వానికి బలైపోయిన టూరిస్టుల ఆత్మకు శాంతి కలగాలని పెంపొందించాలని జయంతో కన్నీటి వీడ్కోలేని కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మూడు రోజులు పాటు చేపట్టిన సంతాప కార్యక్రమంలో బుధవారం జిల్లా కేంద్రం కాకినాడలోనూ, గురువారం నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులోనూ, శుక్రవారం మండల కేంద్రమైన ఏలేశ్వరం లోను జన సైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర మూకల అరాచకత్వాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలను భారతదేశంతో పాటు యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండించింది అన్నారు. ఉగ్రదాడికి పాల్పడిన వారిని సరైన రీతిలో బుద్ధి చెప్పి ఇలాంటి దృశ్చర్యలు పున రాగం కాకుండా కోటం ప్రభుత్వం గడ్డి చర్యలు చేపడుతుందన్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితిలో పార్టీలకతీతంగా భారతీయులందరూ ఏకతాటిపైకి వచ్చి ఉగ్ర మూకల దుశ్చర్యాలను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమానికి జనసైనికులు మేడిశెట్టి సూర్యకిరణ్ ( బాబి ) పెంటకోట మోహన్, శేషగిరిరావు, మసురుకు నాగేశ్వరరావు, పొట్ట సత్యనారాయణ, పలివెల వెంకటేష్ తదితరులు నాయకత్వం వహించారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సైట్స్ బుకింగ్

**- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కలవచర్ల ఇండస్ట్రియల్ పార్క్ పరిశ్రమల స్థాపనకు ఆసక్తి కనపరిచే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సైట్స్ బుకింగ్ చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం రాజానగరం మండలం కలవచర్ల ఇండస్ట్రియల్ పార్క్ ప్రాంతాన్ని సమన్వయ శాఖల అధికారులతో కలిసి పర్యటించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించిన కలవచర్ల ఇండస్ట్రియల్ పార్క్ 390 సైట్స్ బుకింగ్ చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి పారదర్శక విధానం లో ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటు కి రిజర్వేషన్ అనుసరించి స్థలాలు కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 390 ప్లాట్స్ లో వేమగిరి, జేగురుపాడు గ్రామాలకి చెందిన 197 మందికి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు అనుమతి ఇవ్వడం జరిగిందని అధికారులు వివరించారు. మిగిలిన స్థలాలు కోసం ఆసక్తి ఉన్న పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించనున్నట్లు తెలిపారు. ఎస్ సి, ఎస్టీ లకి సంబంధించి సైట్స్ కేటాయించినట్లు అధికారులు తెలిపారు. వెబ్ సైట్‌లో రెండు మూడు రోజులలో పబ్లిక్ డొమైన్ లో సైట్ వివరాలు, ధర, రిజర్వేషన్ వివరాలుతో కూడా సైట్స్ బుకింగ్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలియ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జెడ్ ఎం (ఏపీ ఐఐసి) రమణ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, ఏపీ ట్రాన్స్కో కే.తిలక్ కుమార్, ఏ డీ ప్రదీప్ కుమార్, తహసిల్దార్ దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సూర్యఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎపిఎం సూర్యనారాయణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇన్‌చార్జి ఎపిఎం శ్రీనుబాబు ఆధ్వర్యంలో యానిమేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎపిఎం పుప్పాల సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథక ప్రాముఖ్యాన్ని యానిమేటర్లకు వివరించారు. పిఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిలు శ్రీనివాస్, దుర్గాదేవి, సిహెచ్.జ్ఞానవతి, అకౌంటెంట్ సూర్య, మండలంలోని యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 29వ తేదిన ఉదయం 11.00 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించబడునని, కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ కార్మికుల ధర్నా

**- తాసిల్దారుకు వినతి పత్రం**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలంటూ రాజవొమ్మంగి తాసిల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్ననిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అంద జేశారు.రాజవొమ్మంగి భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది కార్మికులు భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని,భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా గత అనేక సం?లుగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ గత వైసిపి ప్రభుత్వం 1214 మెమో జారీచేసిందని ఫలితంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు అన్ని రాష్ట్రాల్లో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. మొన్నటి వరకు కలిసి వున్న తెలంగాణా రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పలు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు అమలవుతున్న సంక్షేమ పథకాలకు అదనంగా కొత్త పథకాలు ప్రారంబించి అమలుచేస్తున్నారని మన రాష్ట్రంలో మాత్రం 1214 మెమో ఇచ్చి అమలువుతున్న సంక్షేమ పథకాలు అపివేశారని. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వ పెద్దలు ఎన్నికల మేనిఫెస్టోలో హామి ఇచ్చినట్లుగా ఇప్పుడు రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్దరించి,పెండింగ్లో ఉన్న క్లైమ్లను వెంటనే విడుదలచేయా లన్నారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్ర మంలో తాపీ మేస్త్రీల సంఘం,ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు ఎస్ వీరబాబు, సత్తిబాబు, బి రాజబాబు,వి నూకరాజు,ఏ యోహాన్,కామరాజు, చిన్ని రాంబాబు,వి భద్రం తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా దోమలతో అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** మలేరియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు పరిపూర్ణమైన అవగా హనను పెంపొందించుకొని అప్ర మత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు ప్రజలకు పిలుపు నిచ్చారు. స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ప్రపంచ మలేరియా నిర్మూలన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ మలేరియా నిర్మూలనను వేగవంతం చేయడానికి పునరుద్ధరించబడిన అంకితభావం, వినూత్న ప్రణాళిక సమిష్టి కృషి యొక్క ఆవశ్యకతను ప్రపంచ మలేరియా దినోత్సవం గుర్తు చేస్తుందన్నారు. మలేరియా గురించి అవగాహన పెంచడానికి, వ్యాధిని నియంత్రించ డానికి, నివా రించడానికి, చివరికి మలేరియాను రూపుమాపడానికి చర్యలను ప్రోత్సహించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఈ ఏడాది మలేరియా దినోత్సవం సందర్భంగా 'మలేరియా మనతోనే అంతం' అనే ఇతివృత్తంతో ఏర్పాటు చేసిన కార్యాచరణకు అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇది మలేరియా నిర్మూలన వైపు పురోగతిని వేగవంతం చేయడానికి అన్ని స్థాయిలలో ప్రయత్నాలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా నిర్దేశించార న్నారు. చికిత్స తోపాటు, ఈ ప్రాణాంతక అనారోగ్యం నుండి వ్యక్తులు, సమాజాలను రక్షించడంలో నివారణ చిట్కాలు చాలా కీలకమైనవన్నారు. మలేరియాను వ్యాప్తి చేసే దోమ కుట్టిన 10-15 రోజుల తర్వాత లక్షణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. చికిత్స చేయకు ండా వదిలేస్తే, మలేరి యా అవయవ వైఫల్యం, కోమా లేదా మరణం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందన్నారు. కాబట్టి మలేరియా అని అనుమానిం చినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించి రోగ నిర్ధారణకై వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి అనుగుణంగా చికిత్సలు చేయించు కోవాలన్నారు. జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నుంచి ముమ్మిడివరం గేటు వరకు మలేరియా వ్యాధి నియంత్రణపై నినాదాలతో అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీనీ నిర్వహించామన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.రాజు ప్రసంగిస్తూ మురికినీటి నిల్వలు లేకుండా మెలకువలు పాటించాలని ప్రజలందరూ చైతన్యవంతులై మలేరియాను అంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీని తొలుత ఆసుపత్రి వద్ద జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర ప్రారంభించారు. ఈ ర్యాలీలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మలేరియా ఫైలేరియా సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని మలేరియా అంతం మన పంతం అంటూ నినా దాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు ఎం.ఎం.మణిదీప్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎన్.వి.రామారావు, ఎస్.రాజబాబు, ఫైలేరియా సూపర్వైజర్ ఎస్.సత్యనారాయణ, హెల్త్ విజిటర్ ఏ.లక్ష్మి, జిల్లా మలేరియా ఆఫీస్ సిబ్బంది వై.ఆదినారాయణ, ఏ.ఆర్.ఎల్.నాగరాజు, రవి పాల్గొన్నారు.

## రెవెన్యూ సర్వే ముఖ్యమైన చట్టాలపై వీఆర్వోలకు క్విజ్ పోటీలు



**రావులపాలెం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో పనిచేసే రెవిన్యూ అధికారులకు సర్వే మరియు ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించేందుకు క్విజ్ పోటీ పరీక్షలను నిర్వహించినట్లు కొత్తపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పోలపల్లి శేఖర్ పేర్కొన్నారు. గురువారం రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెవెన్యూఅధికారులకు ఇతర సిబ్బందికి ఈ పోటీ పరీక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా మీరు మాట్లాడుతూ ాెవెన్యూ డివిజన్లోని అన్ని మండలాల తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే గ్రామ సర్వేర్లు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు ఇతర సిబ్బందికి కూడా సర్వేలపై అవగాహన ముఖ్యమైన చట్టాలపై రెవెన్యూఅధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడాఅవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని డివిజన్లో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్, పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ మానవహారం




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్, పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ ఆ దాడిలో మృతులకు సంతాప సూచకంగా జనసేన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు శుక్రవారం పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకా యల చినరాజప్ప, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజాసూరి బాబురాజు,జనసేన పార్టీ పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన మాజీ ఎమ్మెల్యే శేషారావు



పెరవలి,మేజర్‌న్యూస్:నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి మండలం, ఉండ్రాజవరం మండలం, నిడదవోలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఏప్రిల్ 25వ తేదీ శుక్రవారం నిడదవోలు మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గంలోని నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన జుజ్జవరుపు దీపికకు రు1,83,000లు,ఈడ్పుగంటి కృష్ణకు రు.1,16,000లు, ఆలపాటి కృష్ణకుమారికి రు.1,00,163లు గోపవరం గ్రామానికి చెందిన బొల్లం సత్యనారయణకు రు1,06, 684లు, పందలపర్రు గ్రామానికి చెందినభోగిరెడ్డి వెంకన్నబాబుకు రూ.45,000లు, ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామానికి చెందిన ఈడ్పుగంటి అశోక్‌కు రు.5,86,000లు,ఈడ్పుగంటి పద్మావతికి రు1,80,000లు,పెదపూడి అచియ్యకు రు59,500 లు,వడ్లూరు గ్రామానికి చెందిన భూపతి సత్యనారయణ రాజుకు రూ 43,000 లు,పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామానికి చెందిన ఆకుల హరిచరణ్ కు రూ. 2,71,066 లు,తీపర్రు గ్రామానికి చెందిన శ్రీమతి సురభికు రూ 68,000లు ముక్కామల గ్రామానికి చెందిన నిడదవోలు అవినాష్‌కు రు.1,75,00ల చెక్కులను నిడదవోలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నిడదవోలు మండల అధ్యక్షులు వెలగన సూర్యారావు, ఉండ్రాజవరం మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల అధ్యక్షులు అతికాల రామకృష్ణ(శ్రీను) మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల సురేంద్ర వేంద్ర వెంకట్రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణ రెడ్డితో చిర్ల జగ్గిరెడ్డి మర్యాదపూర్వక భేటీ



**రావులపాలెం,మేజర్‌న్యూస్** :ఇటీవల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులుగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డి తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్,పిఎసి కన్వీనర్ సజ్జల రామకృష్ణ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు, పదవి చేపట్టిన అనంతరం తొలిసారి చర్ల జగ్గారెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డితో బేటీ అవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరు ఇరువురు కొద్దిసేపు పార్టీ తధానంతర పరిణామాలపై అభివృద్ధి అంశాలపై కొద్దిసేపు చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియ చేసినట్లు వీరు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉగ్రవాద దాడులు నిరసిస్తూ ర్యాలీ




**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఈనెల 22వ తేదీన జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదులు దాడిలో మరణించిన భారతీయులకు సంతాపం తెలుపుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫామ్ ఆధ్వర్యంలో దేవి గుడి సెంటర్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినాదంతో ఇండియన్ ఆర్మీ జిందాబాద్ అని అమరవీరులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిచెర్ల ప్రేమ్ స్వరూప్, జిల్లా బోర్డు కన్వీనర్, పిట్ల ప్రభాకర్, బోర్డు మెంబర్ రంపచోడవరం నియోజకవర్గం, ఈ.సత్తిబాబు అడ్డతీగల మెంబెర్, మారేడుమిల్లి మండల ప్రెసిడెంట్ బిల్లీ గ్రహం రెడ్డి, కన్నబాబు రంపచోడవరం మండల జాయింట్ సెక్రెటరీ, జి.రాజమన్యం ఏరియా మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ఈఏపి సెట్ పరీక్ష దరఖాస్తుకు రూ.1000 అపరాధ రుసుముతో మే 1 వరకు గడువు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపి సెట్)-2025 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షకు అపరాధ రుసుం లేకుండా ఈనెల 24వ తేదీ గురువారంతో దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసిందని ఏపిఈఏపి సెట్-2025 ఛైర్మన్ మరియు జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.సిఎస్ ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు.

ఏపిఈఏపి సెట్-2025 ప్రవేశ పరీక్షకు అపరాధ రుసుం లేకుండా గురువారం వరకు 3,58,017 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఇంజనీరింగ్ విభాగానికి 2,77,507 మంది దరఖాస్తు చేసుకోగా, అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి 79,610 మంది దరఖాస్తు చేసుకున్నారని, రెండు విభాగాలకు 900మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈఏపి సెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు https:// cets. apsche.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు రూ.1000 అపరాధ రుసుంతో మే 1వ తేదీ వరకు, రూ.2000 అపరాధ రుసుంతో మే 7వ తేదీ వరకు, రూ.4వేలు అపరాధ రుసుంతో మే 12వ తేదీ వరకు, రూ.10వేలు అపరాధ రుసుంతో మే 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఏపి ఈఏపి సెట్-2025 కన్వీనర్ ప్రొ. వి.వి.సుబ్బారావు తెలిపారు.

విద్యార్థులు తమ దరఖాస్తులో ఏదైనా సమాచారాన్ని తప్పుగా పూరించినట్లయితే వారు ఈఏపి సెట్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదిస్తే మే 6వ తేదీ నుండి మే 8వ తేదీ వరకు సవరించుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్‌లను మే 12వ తేదీ నుండి ఏపి ఈఏపి సెట్ వెబ్‌సైట్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా 0884-2359599, 0884-2342499 ఫోన్ నెంబర్ల ద్వారా గాని,helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడి ద్వారాగాని సంప్రదించవ చ్చునని కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

# నాటి "పత్రశాయి"... నేటి వైద్యురాలు

– కొండ్రెడ్డి లక్ష్మీశ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు



దేశవ్యాప్త ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల గురించి అందరికీ తెలిసిందే. ఇక్కడ నర్సరీ రైతులు దేశ విదేశాలలోని ప్రత్యేకమైన మొక్కలను ఇక్కడకు తీసుకొస్తూ ఉంటారు. ఇక్కడినుంచి అనేక ప్రత్యేక మొక్కలు విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. అయితే సుమారు ఇరవై ఏళ్ల క్రితం అంటే 2005లో ఈనాడు మెయిన్ ఎడిషన్ మొదట పేజీలో ఒక వార్త ప్రచురించారు. దేశంలోని అన్ని ఎడిషన్ లోనూ ఆ వార్త వచ్చింది. ఆ వార్త ఏంటంటే నీటిలో తేలియాడే ఆకుపై పసిపాప పాలు తాగుతూ పడుకుంది. అదీ ఆ మొక్క ప్రత్యేకత. మన దేశానికి ఈ మొక్క అప్పుడే పరిచయమైంది. దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశమైంది. రాజమహేంద్రవరం కేంద్రంగా సుదీర్ఘ కాలం పాటు ఈనాడు ఫోటో జర్నలిస్టుగా పనిచేసిన శ్రీనివాస్ పట్నాయక్ ఈ నర్సరీలలో ఎన్నో ప్రత్యేకమైన ఫోటో వార్తలు ఇచ్చారు. ఒకరోజు ఆయనకు వేమగిరి జాతీయ రహదారి పక్కన ఉన్న సుందరరామరాజు గారి నర్సరీలో పెద్దపెద్ద ఆకులతో ఉన్న విక్టోరియా అమెజోనికా (ప్రపంచంలోనే పెద్ద ఆకులు కలిగిన నీటి మొక్క) ఈ మొక్క కనిపించింది. దీని ప్రత్యేకత ఏంటని రైతును అడగగా ఈ ఆకు మీద నాలుగైదు నెలలు పైబడిన పిల్లలు పడుకున్నా నీటిలో మునగరని, అంత బలమైన ఆకులని వివరించారు. అంతే... ఎలాగైనా ఆకుపై పాప లేదా బాబును పడుకోబెట్టి ఫోటో తీయాలి అనుకున్నారు పట్నాయక్. అప్పటి కడియం ఈనాడు విలేఖరిగా ఉన్న తోకల శ్రీనివాసుకు ఈ బాధ్యత అప్పగించారు. తోకల శ్రీనివాసరావుకు రాజమండ్రిలో ఉండే దగ్గర బంధువైన కామిరెడ్డి సూర్య ప్రకాష్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. శ్రీనివాసరావు మాట తీయలేక ఇష్టం లేక తన ఆరునెలల పాపను తీసుకొచ్చి ఈ ఆకుపై పడుకోపెట్టారు. అంతే పట్నాయక్ కెమెరా క్లిక్ మంది. అద్భుతమైన ఫోటో ఆవిష్కరించింది. పెద్ద ఫోటోతో ప్రముఖంగా "పత్రసాయి" (ఆకుపై పడుకున్న శ్రీమహావిష్ణువు) హెడ్డింగ్‌తో ప్రముఖంగా ప్రచురించడంతో నాటి పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. జర్నలిస్టు, ఫోటో జర్నలిస్టు ఇద్దరు శ్రీనివాసరావులకు ఈనాడు యాజమాన్యం అభినందిస్తూ బహుమతులు అందించారు.

ఆనాడు ఫోటోలో పాప నేడు వైద్యురాలు. పసి ప్రాయంలోనే ఎందరో దీవెనలు అందుకున్న ఈ అమ్మాయి జనరల్ కేటగిరిలో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ సీటు సంపాదించింది. ప్రస్తుతం ఆ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతుంది. పేరు కామిరెడ్డి సాయి సత్య రత్నశ్వేత. ఆనాడు ఇష్టం లేకపోయినా ఈ ఫోటోకు ఒప్పుకున్నా ఇప్పుడు ఆ అమ్మాయితో పాటు కుటుంబ సభ్యులు అదృష్టంగా భావిస్తున్నారు. పట్నాయక్ తీసిన ఈ అమ్మాయి ఫోటోకు మెచ్చి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2005 సంవత్సరానికి ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డును ఇచ్చింది.

# పహల్గామ్ ఉగ్రదాడికి నిరసన వ్యక్తం చేసిన జగ్గంపేట ముస్లిం సోదరులు

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా కాకినాడ జిల్లా జగ్గంపేటలోని సున్ని జామియా మసీద్‌లో శుక్రవారం మధ్యాహ్నం నల్ల రిబ్బన్లు, జండాలతో ముస్లింలు సోదరులు నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ గఫూర్ ఆధ్వర్యంలో కాశ్మీర్‌లో టూరిస్ట్ భారతీయులను కాల్చి చంపిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ గఫూర్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం లక్కరయ్యి తోయబా, మిల్టెంట్లు,పాకిస్తాన్ తీవ్రవాదులు భారతీయ విహారయాత్రి కులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీసిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన భారతీయు లందరికీ కుల, మతాలకు అతీతంగా భారతీయులుగా ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు.పాకిస్తాన్ తీవ్రవాదులు చేసిన ఈ యొక్క దాడిని ఇండియన్ ముస్లింలుగా మేమంతా ఖండిస్తున్నామ న్నారు. పాకిస్తానీ మీద పోరాడడానికి ఇండియన్ ముస్లింగా మేమంతా సిద్ధంగా ఉన్నామన్నారు.. ప్రతి కుటుంబం నుంచి ఒక ముస్లిం కుర్ర వాడిని ఇచ్చి పాకిస్తానీలను మట్టు పెట్టడానికి, పాకిస్తాన్లో చొరబడడానికి సిద్ధంగా ఉన్నామని జగ్గంపేట ముస్లిం సోదరుల తరపున తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు పట్ల ఎంత కఠినంగా వ్యవహరించినా



ముస్లీం సమాజమంతా వెనుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సున్ని జామియా మస్జిద్ కమిటి అధ్యక్షులు షేక్ ఆరిఫ్, ఉపాధ్యక్షులు డాక్టర్ బాషా, సెక్రటరీ షేక్ రెహమాన్, జాయింట్ సెక్రటరీ యమ్.డి.ఇబ్రహీం, ట్రెజరర్ షేక్ మొహిద్దీన్, సభ్యులు షేక్ వలీ, యమ్.డి. ఖాజా, షేక్ ఖాజు మోహిద్దీన్, షేక్ దాదా, యమ్.డి. ఖలీల్, షేక్ అలీషా, షేక్ నన్ను, షేక్ మీరాషా తదితరులు పాల్గొన్నారు.

# కంచి విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు

– 27న చల్లా కళ్యాణ మండపంలో అవగాహన సదస్సు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కంచిలోని కామకోటి యూనివర్సిటీకిచెందిన చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ విద్యాలయంలో గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కంచి పీఠం ప్రతినిధి, వేద పురోహితులు ఆకెళ్ళ మురళీకృష్ణ శర్మ తెలిపారు. దీని నిమిత్తం యూనివర్సిటీ విశ్వవిద్యాలయ యాజమాన్య, అధ్యాపకులతో ఈ నెల 27 తేదీన కాకినాడ విద్యుత్ నగర్లో ఉన్న చల్లా కళ్యాణమండపంలో ఉదయం 10 గంటల నుంచి ఐదు గంటల వరకు అవగాహన సదస్సు, చేరేందుకు ప్రవేశాల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. శుక్రవారం చల్లా కళ్యాణమండపంలో ఆకెళ్ళ మురళీకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ విశ్వవిద్యాల యంలో విద్యార్థులకు ధర్మం ఎలా ఉండాలో జీవితంలో ఎలా ఉన్నత స్థితికి చేరాలనేది, క్రమశిక్షణకు సంబంధించి విద్యను నేర్పుతారన్నారు. ఇంజనీరింగ్ విద్యతోపాటుగా ఇంకా ఎంపీఏ, ఎంబీఏ, ఎంటెక్ వంటి విద్య నిమిత్తం యూనివర్సిటీలో విద్యను బోధిస్తారన్నారు. అలాగే విద్యార్థులకు ఉపకరణాలు హాస్టల్ వంటి సదుపాయాలు ఈ కంచి పీఠం ఆధ్వర్యంలో జరిగే ఈ విశ్వవిద్యాల యంలో విద్యార్థుల్లో విద్యను అభ్యసించడం ద్వారా ధర్మం, మంచి అలవాట్లు కలుగుతాయన్నారు. తద్వారా వారు ఉన్నత స్థితికి చేరి ఉద్యోగంలో రాణించవచ్చని చెప్పారు. అలాగే తిరుపతిలో కంచి పీఠం ఆధ్వర్యంలో పాఠశాలలో బ్రాహ్మణ బాలికలకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే కంచి ఆధ్వర్యంలో సిబిఎస్ సిలబస్ చెన్నై, పొదిలి, ఇంకా తెలంగాణ వంటి ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో విద్యను బోధిస్తున్నట్లు మురళీకృష్ణ చెప్పారు. కంచి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు చేరి తమ ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకెళ్ళ మురళీకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు చల్లా నిరంజన్ శ్రీనివాస్, దేవత పుత్రరావు, సరిపెల్ల శ్రీరామచం ద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** రెవెన్యూ అధికారులంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ రాజేశ్వరరావు అన్నారు.శు క్రవారం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన రెవెన్యూ సిబ్బంది నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. రెవెన్యూ సర్వే ఉద్యోగులకు రెవెన్యూ సర్వే ముఖ్యమైన చట్టాల పై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో మే 7న రెవెన్యూ క్విజ్ నిర్వహించుటకు జిల్లా అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగా రెవెన్యూ డివిజన్ లలోని అందరు మండల స్థాయిలో రెవెన్యూ సర్వే విభాగాలలో పని చేసే ఉద్యోగులకు రెవెన్యూ, సర్వే ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో, జిల్లా యంత్రాంగంశుక్రవారంవ్రాత పరీక్ష నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రామచంద్ర మూర్తి, ఆర్ఐ భాను ఉన్నారు.

## మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో దోమల ద్వారా వచ్చే మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పీహెచ్సీ వైద్యులు సౌమ్య,హైమశ్రీలు అన్నారు.శుక్రవారం మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమీపంలో ఉన్న డ్రైన్ లు ఖాళీ ప్రదేశాలలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా మలేరియా దోమల నుండే వ్యాప్తి చెందుతుందన్నారు. దీనికి సంబంధించిన దోమలు తాగి పడేసిన కొబ్బరిబొండాలు నిల్వ ఉంచిన నీటిలో ఇవి దాగి ఉంటాయని, ప్రతి ఒక్కరూ దోమల తెరలు వాడుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ వ్యాధి సంభవించిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సూర్యనారాయణ, విజయ భాను, పీహెచ్ఎన్ అరుణ కుమారి, సిహెచ్ఓ చంటమ్మ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బైబిల్ విద్యలో డాక్టరేట్ పురస్కారం

– హైదరాబాద్‌లో ఏసీటీసీలో డాక్టరేట్ అందుకున్న పాస్టర్ పాల్ సుధాకర్



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** బైబిల్ గ్రంథంపై పరిశో ధనలు విజయవంతంగా పూర్తిచేసిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన, జిఎస్ఇఎల్సి మిషన్ పాస్టర్ పాల్ సుధాకర్ ను డాక్టరేట్ పురస్కారం వరించింది.ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఆంధ్రా క్రైస్తవ దైవజ్ఞాన కళాశాలలో శుక్రవారం ఆయన ఈ పురస్కారం అందుకున్నారు. అదే కళాశాలలో గతంలో పాల్ సుధాకర్ బైబిల్‌లో విద్య పూర్తి చేశారు. అనంతరం చర్చిలో పాస్టర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు డాక్టరేట్ పురస్కారం రావడంతో స్థానికులు ఆనందం వ్యక్త పరుస్తున్నారు. దశాబ్దాలుగా పాస్టర్‌గా పనిచేస్తున్నారని, అందరితో చక్కని సమన్వయం చేసుకుం టూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. బైబిల్ పాఠ్యాంశాలు ప్రజలకు వివరించడంలో ఎంతో జ్ఞానవంతులుగా చెప్పారు. డాక్టరేట్ అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎన్నో ఏళ్ల కష్టానికి, శ్రమకి ఈగౌరవం దక్కడం పూర్వ జన్మ సుకృతం, దేవుడు ఇచ్చిన జ్ఞానాన్ని ప్రజలకు తెలియపరుస్తూ అందరినీ సత్య మార్గంలో నడిపించేందుకు అంకిత భావంతో, శక్తి వంచన లేకుండా నిరంతరం కృషిచేస్తానని పాల్ సుధాకర్ తెలిపారు. డాక్టర్ అందుకోవడం పట్ల పాస్టర్ల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.







# శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద నిలయంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**– ముడిసరుకు లభ్యత, తయారీ పరిశీలన**

**ఆలమూరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని చింతలూరు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద నిలయ కేంద్రాన్ని శుక్ర వారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంద ర్శించి ఆయుర్వేద మందులు తయారీ విధానాల ను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన ముడి సరుకు లభ్యత ఎంతో ప్రాచుర్యం పొందిన ఆయుర్వేద మందులు ఎగుమతి అంశాలపై నిర్వా హకులతో ఆరా తీశారు. అదేవిధంగా కేంద్రంలోని మందుల తయారీ ప్ర యోగశాల మందుల నిల్వలు గిడ్డంగులు మందుల నాణ్యత ప్రమాణా లు, రిజిస్టర్లు అనుమతులు మందులు తయారీకి వినియోగించే పరిక రా లు ఫార్ములాలు మిషనరీ ప్రాసెసింగ్ ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన నిర్వాహకులను కేంద్రంలో ఏయే అనారో గ్యాలకు సంబ ంధించిన రకాల ఆయుర్వేద మందులను తయారు చేసి విక్రయి స్తున్నది అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కోఆర్డి నేటర్ పి ఆర్ కృష్ణన్, ఆర్డీవో పి శ్రీకర్, తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు ఎంపీడీవో ఎ రాజు పంచాయతీ కార్యదర్శి వీరన్న చౌదరి, రాజశేఖర్ పాల్గొన్నారు.

